# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 10 ఫిబ్రవరి 2024


## వైకాపా, టీడీపీ, జనసేనలు బీజేపీకి బానిసలు

**వేంపల్లె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**



రాష్ట్రానికి చెందిన వైకాపా, టీడీపీ, జనసేన ప్రాంతీయ పార్టీలు బీజేపీకి బానిస పార్టీలని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం వేంపల్లెలో మీడియా సమా వేశంలో మాట్లాడుతూ పైమూడు పార్టీలు బీజేపీ చేతిలో కీలుబొమ్మలుగా, కబాలీలుగా తయారు కావడం శోచనీయం అన్నారు. రాష్ట్రానికి బీజేపీ నెంబర్ 1 ద్రోహి అన్నారు. ప్రత్యేకహోదాకు పంగ నామం పెట్టిందన్నారు. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీకి పంగనామాలు పెట్టిందన్నారు. రాష్ట్రానికి బీజేపీ చేసిన అన్యాయం గురించి ఆయన వివరించారు. బీజేపీలో బి అంటే బాబు, జే అంటే జగన్, పీ అంటే పవన్‌గా తయారైందని ఆయన అభివర్ణించారు. వేతనాలు పెంచాలని శాంతియుతంగా ఆశాకార్యకర్తలు నిరసన తెలుపుతూ ఉంటే వారిపై వైకాపా ప్రభుత్వం దుశ్శాసనం కొనసాగించడం రోడ్లపై ఈడ్చివేయడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వ చర్యలను కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోందన్నారు. ఆశాకార్యకర్తల డిమాండ్లను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోందన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయాలి

**- డీఈవో అనురాధ**

**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**



పదో తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయాలని డీఈవో అనురాధ పేర్కొ న్నారు. పులివెందులలోని రమణప్పసత్రం, అహోబిళాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను శుక్ర వారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో ఆమె మాట్లాడారు. పరీక్ష లపై ఎటువంటి భయాందోళన లు పెట్టుకోకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సంసిద్ధం కావాలని తెలిపారు. ఇప్పటినుండైనా మంచి ప్రణాళికతో చదివితే విజయం సాధించాలన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జాతీయ సమాచార కార్యదర్శి పి.సనావుల్లా ఏర్పాటు చేసిన పరీక్షలంటే భయం ఎందుకు విజయం నీదే వగాహన కరపత్రాలను, ప్రతిజ్ఞ పోస్టర్లను డీఈవో ఆవిష్కరించారు. ఇస్లాం పురం ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండి సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం డీఈవోకు పచ్చనిమొక్కలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులు, వైఎస్ఆర్‌టీఎఫ్ నాయకులు వెంకటనాథరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యా యులు యూనస్, ప్రహ్లాద, లతీఫ్, అహోబిళం ఉపాధ్యాయులు జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాలి

## ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- కడప, కమలాపురం నియోజకవర్గాల పోలీసు అధికారులకు దిశానిర్దేశం**






**కడప క్రైం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

రానున్న సార్వత్రిక ఎన్నికలకు పోలీసు అధికారులు, సిబ్బంది సర్వసన్నద్ధం కావాలని, ఎలాంటి సంఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందో బస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో కడప, కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గాల పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో కార్యాచరణ ప్రణాళికపై జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాల పట్ల పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ఘర్షనలకకు తావులేకుండా చూడాలన్నారు. ఏవైనా సంఘటనలు జరిగినప్పుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్ఎస్వీ కృష్ణారావు, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, సెక్టార్ పోలీసు ఆఫీసర్లు, ప్రత్యేక బ్రాంచ్, ఎన్నికల సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించండి

## అధికారులను ఆదేశించిన జేసీ పర్వాన్‌అహ్మద్‌ఖాన్

**పీలేరు, ఫిబ్రవరి 09 ప్రభాతవార్తః**



పీలేరు అసెంబ్లీ నియోజకవర్గం 163లో పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పర్వాన్‌అహ్మద్‌ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల తహశీల్దార్లు, సెక్టోరియల్ అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నాయని అధికారులు ఎన్నికలకు సమా యాత్తంగా ఉండాలని అన్ని కేంద్రాలో మౌళికవసతులు విద్యుత్, తాగునీరు వంటి సదుపాయాలు తప్పనిసరిగా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సెక్టోరియల్ అధికారులు వారివారి పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా పరిశీలించి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా అందరు పని చేయాలన్నారు. అనంతరం స్థానిక మార్కెట్ యార్డు, మెయిన్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఓ రమా నియోజక వర్గంలోని పీలేరు, కలికిరి, వాల్మీకి పురం, కేవి.పల్లె, కలకడ, గుర్రంకొండ మండలాల తహశీల్దార్లు మహబూబ్ బాషా, విజయకుమారి, ఖతిజాకుబ్రా, నయాజ్ అహ్మద్,ప్రదీప్. సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న స్మార్ట్‌సిటి ద్వారా తక్కువ ఖర్చుతో ప్లాట్లు

## ఆర్డీవో ఆకుల వెంకటరమణ





**బద్వేలు రూరల్ , ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)**

జగన్ స్మార్ట్ సిటి ద్వారా సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ఖర్చుతోనే ప్లాట్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఆర్డీవో ఆకుల వెంకటరమణ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జగనన్న స్మార్ట్ సిటి మొదటి విడత పంపిణీలో 40 మందికి ప్లాట్లు కేటాయింపు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ లక్షల రూపాయలు కొనుగోలు చేసే శక్తి లేనప్పటికీ జగన్నన్న స్మార్ట్ టౌన్‌షిప్ ద్వారా తక్కువ ఖర్చుతో పేదలకు ఇంటిపట్టాలు అందించడం జరుగుతుందన్నారు. ఇది ముఖ్యమంత్రి పేదల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని, కడప పట్టణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ద్వారా మధ్యతరగతి కుటుంబాలకు ప్లాట్లు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుడా వైస్ చైర్మన్ నందన్, ప్లానింగ్ అధికారి మహమ్మద్ ఆసిఫ్, జూనియర్ ప్లానింగ్ అధికారి శారదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

## మరో ముగ్గురికి జైలుశిక్ష, జరిమాన

**ముద్దనూరు, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త**

జిల్లాలో సంచలనం సృష్టించిన ముద్దనూరులో సీఎస్ఐ చర్చి ఎన్నికల విశయంలో జరిగిన హత్య కేసులోని నిందితులను ప్రొద్దుటూరు న్యాయస్థానం శిక్ష విధించినట్లు సీఐ దస్తగిరి శుక్రవారం తెలిపారు. సీఐ వివరాల మేరకు 2016 ఫిబ్రవరి 7వ తేది ముద్దనూరులోని సీఎస్ చర్చి కాంపౌండ్‌లో చర్చి ఎన్నికలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఎన్నికలో బోనం రాజారత్నం, సురేష్, అనిల్ కుమార్, రవి ప్యానల్ ఓటమి పాలయ్యారు. అంతకు ముందు వీరు చర్చి పెద్ద మనుషులుగా ఉన్నారు. చర్చికి సంబంధించిన లావాదేవీలు వీరు చూసేవారు. ఎన్నికల అనంతరం చర్చిలో గెలుపొందిన సభ్యులు ఓడిపోయిన వారిని గత ఖర్చులు, మిగులు డబ్బులు గురించి అడిగారు. మీకు ఎందుకు చెప్పాలని రాజారత్నం, సురేష్, అనిల్‌కుమార్, రవి కత్తులతో దాడి చేయగా యామవరం ఉదయ్‌కుమార్(27) అక్కడికక్కడే మృతి చెందారు. రమేష్, అనిల్, శాలెం, రాజ్, సుధాకర్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ మేరకు ముద్దనూరు ఠాణాలో క్రైం నెంబర్ 138/2016 అప్పటి సీఐ రవిబాబు, ఎస్ఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసి ఏ-1గా సురేష్‌కుమార్, ఏ-2 అశోక్ అనిల్‌కుమార్, ఏ-1 రాజారత్నం, ఏ5 దేవసహాయం, ఏ6 రవి, ఏ7 ధనరాజ్‌లపై కేసు నమోదు చేశారు. వీరిలో ఏ5 దేవసహాయం, ఏ7ధనరాజ్ అనారోగ్యంతో మృతి చెందారు. 8ఏళ్ల విచారణ అనంతరం నిందితులకు న్యాయమూర్తి రమేష్‌కుమార్ సాక్ష్యాలు పరిశీలించి నేరం రుజువు కావడంతో శిక్ష విధించారు. ఏ1, ఏ6 సురేష్‌కుమార్ రవి జీవితఖైదు, రూ.1.50లక్షలు జరిమాణ, ఏ3 అనిల్ మూడేళ్ల జైలుశిక్ష రూ.2లక్షలు జరిమాణా, 2-4 రాజారత్నంకు మూడు సంవత్సరాలు జైలుశిక్ష రూ.1లక్ష జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. ముద్దనూరు కోర్టు కానిస్టేబుల్ డి.రమేష్, కె.రమేష్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# రూ. లక్షలు పలుకుతున్న ప్రభుత్వ సర్వేయర్ల ధరలు

## సచివాలయ సర్వేయర్ల చేతివాటం...నోటీసులు ఇవ్వకుండానే కొలతలు...

**రాజంపేట,ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:**

మండలాలలో, సచివాలయాల్లో పనిచేసే సర్వేయర్లు చేతివాటం బాగానే ఉన్నట్లు తెలుస్తుంది. మండల సర్వేయర్లు సర్వే రేట్లు కూడా లక్షల్లో పలుకు తున్నట్లు తెలుస్తుంది.వీరికి పేదలన్న, ప్రభుత్వ భూములను,సర్వే చేయాలంటే తీవ్ర నిర్లక్ష్య వైకిరి వ్యవహరిస్తున్నట్లు కూడా తెలుస్తుంది.దీనికి తోడు ప్రభుత్వ భూములు సర్వేకు వెళ్తే సమస్యను పరిష్కరివచాల్సిందిపోయి వారి మధ్య చిచ్చులు రేపి భూ వివాదాలకు దారి తీసేందుకు సర్వేయర్లు అజ్యంపోస్తున్నట్లు తెలుస్తుంది. రాజంపేట డివిజన్లోని అన్ని మండలాల్లో మండల సర్వేయర్లు పరిస్థితి, సచివాలయాల సర్వేల పరిస్థితి కొంతవరకు పర్వాలేదనే తెలుస్తుంది. అక్కడున్న తాహసీల్దార్లకూడా వారి పట్ల శ్రద్ధ పెట్టి పేదల భూములను అర్జీలు వచ్చిన వాటిని పూర్తిగా పరిష్కరించిన తర్వాతే ఏద్దైనా ప్రైవేటు, రిజిస్ట్రేషన్, భూములు కొలతలు ఉంటే వారి మధ్య ఎలాంటి వివాదాలు లేకుండా సామరస్యంగా ఉండే వాటిని కొలవాలని కూడా మండలంలోని తాసిల్దారులు సర్వేలకు ఆదేశాలిచ్చి ప్రభుత్వ పరంగా ఉన్న సమస్యలను సత్వరం పరిష్కారం మార్గం చూపుతున్నట్లు తెలుస్తుంది.అయితే రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండంలో సర్వేయర్ల తీరు సచివాలయాలు మొదలుకొని మండలాల వరకు భిన్నంగా ఉన్నట్లు కనపడుతుంది. మండలంలో నెలలే కాదు, ఏళ్ల తరబడి చలనాలు కట్టి తాసిల్దార్ మొదలుకొని ఆర్డీవోల వరకు పెట్టుకున్న అర్జీలను ఇంతవరకు పరిష్క రించిన దాఖ లాలే లేవన్నట్లు పేద ప్రజల నుంచి ఆరోపణ వినబడుతున్నాయి. ప్రభుత్వ భూము లకు సర్వే చేసేందుకు ఎకరానికి 20,000 మొదలుకొని లక్ష రూపాయల వరకు సర్వే చేసేందుకు మండల సర్వేలకు ముట్ట చెప్పాలని మండంలోని ప్రజల నుంచి ఆరోపణ మెండుగా వినమడుతున్నాయి. సర్వేయర్లను రియల్ ఎస్టేట్ కోసం ప్రభుత్వం నియమించినట్లు తెలుస్తోంది. ఈ మండలంలోని మండల సర్వేయర్ల సర్వేకు వెళ్లాలంటే లక్షల రూపాయలు ధర కట్టాల్సిందే, ముందే అడ్వాన్స్ రూపంలో కూడా భూమి స్వభా వాన్ని బట్టి చెల్లించాల్సి ఉంటుందని తెలుస్తుంది. ఇలా చెల్లిస్తే ఈ అధికారికి ఎలాంటి చలానాల కానీ, తహసిల్దార్ ఆదేశాలు కానీ, అవసరం లేదనే తెలుస్తుంది. తానే స్వయంగా వెళ్లి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయలు ఇచ్చిన వారి పట్ల సర్వే చేసేందుకు అన్ని రకాల సమాయతమవు తున్నట్లు తెలుస్తోంది. అవసరమైతే ఎదుటివారిని బెదిరించేందుకైనా సిద్ధమవు తుందన్నట్లు కూడా తెలుస్తోంది. ఈ సర్వేయర్లు మండంలోని అనేక భూముల సర్వే నెంబర్లను మార్చి ఒకరిభూమి ఒకరికి చూపి గొడవలకు దారి తీసే విధంగా పరిస్థితులు కల్పించి ఎంతోమందికి తీవ్రస్థాయిలో ఘర్షణలకు ప్రేరేపించి కోర్టులు పోలీస్ స్టేషన్లకు ఎక్కడమే కాకుండా ఇరువురి మధ్య భూ వివాదాలు దాడులకు దారితీసి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి కూడా ఈ సర్వేలు తోదారి తీసినట్లు తెలుస్తోంది. అక్రమంగా భూ అక్రమాలు చేసి వారికి సర్వేలు చేసేందుకు ఈ సర్వే జిల్లాలోనే అవినీతి కొలతలకు నెంబర్ వన్‌గా చెప్పుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలోనే వై.కోట రెవెన్యూ పొలంలో ఓ రైతు వద్ద భారీగా ముడుపులు తీసుకొని పక్క రైతు పొలాన్ని ఆ రైతుకు కొలిచి ఇచ్చి వారి మధ్య దాడులు ప్రేరేపించే అవకాశం కూడా కల్పించినట్లు తెలుస్తుంది.

ఇటీవల పెంచలయ్య అనే వ్యక్తి భూమిని కొలిచేందుకు గత ఏడాది కాలం నుంచి అనేకమార్లు చలానాల కట్టి సర్వేకు పిలిస్తే ఎకరాకు రూ.20వేలు చొప్పున ఇస్తే వస్తామనీ లేదంటే రానని ఆయనతో వాగ్వివాదానికి దిగినట్లు సమాచారం. సర్వే చేయలేదని పలుమార్లు తాసిల్దార్‌కు చెప్పిన ప్రయోజనం లేదని ఆయన తెలిపారు. ఇటీవల ఓబులవారిపల్లె పంచాయతీలో మాజీ సర్పంచి శ్రీధర్‌రెడ్డి బంధువులకు సంబంధించిన భూముల నెంబర్లు తారుమారు చేసి ఒకరు నెంబర్లు ఒకరికి చూపి ఎన్నో ఏళ్లుగా భూములు సాగు చేసుకుంటున్న ఆ రైతుల మధ్య చిచ్చు కూడా రేసునట్లు ఆయన తెలిపారు. ఈ సర్వేలతో సమస్యలు తీర్చాల్సింది పోయి, వివాదాలను అధికం చేసి గ్రామాల్లో ప్రజల మధ్యచిచ్చులు పెట్టడం తీవ్రమవుతుందని కూడా మాజీ సర్పంచ్ తెలిపారు.ఈ సర్వేయర్ పట్ల కలెక్టర్ దృష్టికి కూడా ఆధారాలతో సమర్పించాలని కూడా ఆయన తెలిపారు.గత బుధవారం పంచాయతీలోని ఆకేపాటి నాగార్జున రెడ్డి కృష్ణారెడ్డి వారి పేరున ఉన్న భూమిని విక్రయించి,రిజిస్ట్రేషన్ చేసి వారి ఇంటి నిర్మాణం చేపడితే ఆ స్థలాలు తమకు చెందినవని విక్రయించిన వారు అడ్డు తిరిగి బాధితులను ఇబ్బందులకు గురి చేస్తుంటే మండల సర్వేయర్ వీధి రౌడీలా వెళ్లి నిర్బంధవు సర్వే నిర్వహించి వారి వద్ద లక్షల దండుకొని విక్రయించిన భూమిని విక్రయదారులకు మళ్లీ కట్టింపెట్టేందుకు నెంబర్లను తారుమారు చేసేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. ఓబులవారిపల్లె మండలం సచివాలయ సర్వేయరును ఇప్పటికే ఒకసారి కలెక్టర్ సస్పెండ్ చేయడం కూడా జరిగింది. అయితే వారిలో ఏమాత్రం భయం కానీ బాధ్యత గానీ లేకుండా మళ్లీ అవినీతి పనులకే ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. వీరిపై కలెక్టర్ ప్రత్యేక చర్యలు చేపట్టకపోతే ఈ రియల్ ఎస్టేట్ సర్వేలతో మండలంలో అనేక గొడవలకు చోటుచేసుకునే అవకాశాలు మెండుగా కనబడుతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయమై ఓబులవారిపల్లె తాసిల్దార్ ఫోన్ ద్వారా వివరణ కోరగా వివాదం ఉన్న ప్రైవేటు భూములను మా సర్వేయర్లు కొలవాల్సిన అవసరం లేదని అదే విధంగా అభ్యంతరం తెలిపిన కూడా, సర్వే చేయమని అలా చేస్తే సర్వేయరుపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అరాచకాలు, అల్లర్లు సృష్టించి

# కేసులు పెట్టించేది టిడిపినే

**- 2015 రాయచోటి బక్రీద్ సంఘటన కేసును పూర్తిగా కొట్టేసిన గౌరవ న్యాయస్థానం**

**ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**

**రాయచోటి, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :**

అరాచకాలు, అల్లర్లు సృష్టించి కేసులు పెట్టించేది టిడిపినేనని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం శాంతికి మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. భద్రత, భరోసా ప్రజలకు మేలు చేసేది వైఎస్ఆర్‌సిపినేనని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని ఎన్నో అరాచకాలు చూసామన్నారు. శాంతికి విఘాతం కలిగించిన పరిస్థితులుండేవన్నారు. రాయచోటి పట్టణంలో 2015లో బక్రీద్ పండుగ సందర్భంగా అప్పటి ప్రభుత్వం విపరీతంగా అరాచకాలఉ సృష్టించి 53 మంది అమాయకులపై 147, 148,341,186, 188,353, 435,332,307, ఆర్‌డబ్ల్యూ149 ఐపిసి సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి వారి భవిష్యత్తుకు ఆటకం కలిగించారన్నారు. ఆ సంఘటనలో వీరెవరూ లేకపోయినా కేసులలో ముద్దాయిలుగా చేశారన్నారు. వారు పాస్‌పోర్ట్ పొందుటకు గాను, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టుటకు ఆటంకాలు కలిగించా రన్నారు. 43 మంది పైన కూడా వేరేరకమైన కేసులు బనాయించా రన్నారు. 53 మందిపైన అటెప్ట్ మర్డర్ తదితర భయానక సెక్షన్లు కింద ఇరికించా రన్నారు. ఆ సమయంలో తాను ప్రతిపక్షంలో ఉన్నానని, వీరికి మద్దతుగా అప్పటి డిజిపిని కలిసి అమాయకులైన వీరిని ఎటువంటి కేసులు, చర్యలు చేపట్టవద్దని ఒత్తిడి చేసిన విషయం అందరికీ తెలుసునన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సంఘటనలో అమాయకులైన యువకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. జరిగిన సంఘటనపై ప్రభుత్వం పోలీసు నివేధికను తెప్పించుకుని ప్రభుత్వం రెండు జిఓలు ఇచ్చిందన్నారు. ఇది చూసి ఓర్వలేక సదరు జిఓలపై కొందరు కోర్టులో వేసి ఆటంకం త కలిగించారన్నారు. అనేకమార్లు వాస్తవ విషయాలను కోర్టుకు తీసుకెళ్లిన నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన జిఓలను సమర్థించి ఆమోదించి ఈ కేసులను పూర్తిగా కొట్టేసిందన్నారు. కోర్టు నిర్ణయంతో ఇంతమంది యువకులకు న్యాయం, మేలు జరగడంపై సంతోషంగా ఉందన్నారు. కొంత మంది రాజకీయంగా ఎదుర్కొనలేక మంచి పనులు చేయలేక విమర్శలు చేస్తున్న వాటిని తాను పట్టించుకోనన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, తన తండ్రి మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, సిఎం జగన్‌ల స్ఫూర్తితో తాను నేర్చుకొన్నానని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. రౌడీయిజం, అల్లర్లకు ఎక్కడా ఆస్కారం లేకుండా ప్రతి ఒక్కరూ పూర్తి బాధ్యతగా వ్యవహరిద్దామని శ్రీకాంత్‌రెడ్డి కోరారు.

# బద్వేలులో కుక్కల హల్‌చల్

## 30 మందికి గాయాలు ...:

## పట్టించుకోని అధికారులు



**బద్వేలు , ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)**

పట్టణంలో కుక్కలు, పందులు హల్‌చల్ చేస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో ఎన్నో పర్యాయాలు కుక్కలబెడదతో అనేకమందికి తీవ్రగాయాలు అయినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో అవి స్వైర విహారం చేస్తున్నాయి. శుక్రవారం పలు ప్రాంతాలలోని కుక్కలదాడితో 30 మంది కి తీవ్ర గాయాలయ్యాయి. మార్తోమానగర్, శివానగర్, పూలబావి వీధి, గాంధీ నగర్, నూర్‌బాష కాలనీ, వెంకటయ్యనగర్, బావనారాయణనగర్, సురేంద్రనగర్, శివరామ క్రిష్ణ నగర్, తెలుగుగంగరోడ్డుతో పాటు పలుచోట్ల కుక్కలు హల్‌చల్ చేసి భయబ్రాంతులకు గురిచేశాయి. గతంలో కూడా పందులు ప్రజల మీదకు దాడి చేసిన ఘటనలు లేకపోలేదు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. 30మందికి కుక్కల దాడిలో తీవ్రగాయాలు ఏర్పడడంతో పట్టణ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. చిన్న పిల్లలు రోడ్డుమీదకు రావాలంటే భయపడే పరిస్థితి ఏర్ప డింది. వీధులలో కుక్కలు హల్‌చల్‌చేస్తుంటే వాటిని బయటకు తరిమేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం వలనే ఇలాంటి సంఘటనలు జరుగతున్నాయని పట్టణవాసులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మాంసం మార్కెట్, చేపల మార్కెట్ తదితర ప్రాంతాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు నడిరోడ్డుపై ప్రజలను కుక్కలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. మాంసం ముక్కలుకోసం ఎగబడడం, అడ్డమొచ్చిన వారిని కొరకడం, వాహనాలలో వెళ్తున్నవారికి అడ్డం రావడం వలన ఎంతోమంది బండిపైనుంచి కిందపడి గాయాలపాలయ్యారన్నారు. ఇలా బద్వేలులో కుక్కలు హల్‌చల్ చేస్తుంటే అధికా రులు పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు.

## ఎస్ఆర్ఐటీలో ప్రాంగణ ఎంపికలు



ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

సాయిరాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న అన్ని బ్రాంచ్‌ల వారికి బెంగళూరుకు చెందిన టట్యాప్ ఎడ్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ట్రైనీ ఉద్యోగాల కోసం ఎంపికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికల్లో రిత్యా కల్యాణి(202), యాస్మిన్(ఈసీఈ), సుష్మిత (సీఎస్ఈ), సుమయ్య (ఈసీఈ), శిల్ప(సీఈ), నజియా సుల్తానా, జమీర్‌బాషా (ఈఈఈ), వినయ ప్రతీక(సీఎస్ఈ), గురు వర్దన్‌రెడ్డి (ఈసీఈ)లు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. వీరికి సంవత్సరానికి 3 లక్షల నుంచి రూ.9లక్షల వరకు వేతనం ఉంటుందని టీపీవో రఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డిలు, హెచ్ఓడీలు అభినందించారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్‌డే

– జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

కడప క్రైం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్‌డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తిగత, స్పౌస్, చిల్డ్రన్స్ మెడికల్ సమస్యల గురించి ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. సిబ్బంది ఫిర్యా దుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## అత్యుత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందికి వీక్లీ బెస్ట్ పెర్‌ఫార్‌మెన్స్ అవార్డు

– జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్



కడప క్రైం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

పోలీసు సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ అత్యుత్తమ పనితీరు కనబరిచిన వారికి వీక్లీ బెస్ట్ పెర్‌ఫార్‌మెన్స్ అవార్డును అంద జేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ముగ్గురు సివిల్, ఒక ఏఆర్ సిబ్బందిని ఎంపిక చేసి నగదు రివార్డు, ప్రశంసాపత్రం అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. మైదుకూరు పీఎస్‌లో కానిస్టేబుల్ రమేష్‌బాబు ఓ వ్యక్తి ఎలాంటి ఆదారాలు లేకుండా తరలిస్తున్న రూ.31.5లక్షల నగదును వాహన తనిఖీలో స్వాధీనం చేసఉకోవడంలో కీలక పాత్ర పోషించారు. ఇటీవల ప్రొద్దుటూరులో భారీగా గోవా నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకోవడలం కీలక పాత్ర పోషించిన రాజుపాలెం పీఎస్ హెడ్‌కానిస్టేబుల్ నాగాంజనేయులు, ప్రొద్దుటూరు వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ బాబా ఫకృద్దీన్‌లను, డీసీఆర్‌బీ ఏఆర్ కానిస్టేబుల్ పెద్దిరాజును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నాన్‌బెయిలబుల్ వారెంట్లు, లోక్‌అదాలత్, ఎలక్షన్ సెల్ విభాగంలోని విధుల్లో అత్యు త్తమ పనితీరు కనబరచడం అభినందనీయమని వీరందరికి వీక్లీబెస్ట్ పెర్‌ఫార్‌మెన్స్ అవార్డు అందించి ముమ్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## కడప ఉక్కు కోసం భూపేష్ పాదయాత్ర




జమ్మలమడుగు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

కడప ఉక్కు ఫ్యాక్టరీ మన హక్కు పేరుతో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి పాదయాత్రలో యువత పెద్దఎత్తున దేవగుడి పాల్గొని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి కోరారు. జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రూట్ మ్యాప్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఉక్కు పరిశ్రమ పేరుతో నియోజకవర్గంలోని ప్రజలను యువతను పెద్దఎత్తున మోసం చేసిందన్నారు. దాని సాధనలో భాగంగా మన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడప ఉక్కు మన హక్కు అనే సంకల్పంతో శనివారం పాదయాత్రను చేయ నున్నారని ఉదయం 7 గంటలకు నారాపుర స్వామి దేవాలయంలో ప్రారంభమై అంభాభవానీ దేవాలయం, కూరగాయల మార్కెట్, గాంధీ బొమ్మ సర్కిల్, ట్యాంక్ వీధి, ఎత్తపురవారి కాలనీ, కన్నెలూరు, గొరిగనూరు, దర్మాపురం, దాన వుల పాడు, సున్నపురాళ్లపల్లె, సిరిగెపల్లె, పెద్దదండ్లూరు గ్రామం వరకు పాదయాత్ర ఉంటుందన్నారు. పెద్దదండ్లూరులో సాయంత్రం 5 గంటలకు బహిరంగ సభ ఉంటుందని పెద్దఎత్తున యువత పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కడప ఉక్కుతో ఇక్కడ యువత భవిష్యత్తు మారుతుందని ఇది ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు.

## పేదలంటే జగన్ ప్రభుత్వానికి చిన్న చూపు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని మత్స్యకాలనీ, టీచర్స్‌కాలనీ ప్రాంతంలో శుక్రవారం నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొ న్నారు. ఈ సంధర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెల్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పధకాల ముందస్థు మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు మెంబర్ ఇస్మాయిల్, మాజీ ఎంపీటీసీ లు పేటరమణ, ఖదీర్, ద్వారకనాధరెడ్డి, నాగభూషణాచారి, ఆసం మల్లికార్జున రెడ్డి, మోహన్‌రెడ్డి, వద్ది బాలుడు, అర్కటవేముల కృష్ణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రామ కృష్ణ, రామమునిరెడ్డి, చీమల రాజ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎం.కంబాలదిన్నెలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ



జమ్మలమడుగు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మైలవరం మండలం ఎం.కంబాలదిన్నె గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి భార్య జ్యోతమ్మ, తల్లి సరస్వతమ్మలు ముందుగా సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి పేద, మధ్య తరగతి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పెంచిన కరెంటు, నిత్యావసర సరుకులా అన్ని రకాలుగా పెరిగిన దరలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండయ్య యాదవ్, పాపిరెడ్డి, సూర్య పెద్దిరాజు, శివమ్మ, మరియమ్మ, లక్ష్మీదేవి, అరుణ, రమణమ్మ, సుబ్బలక్ష్మి, నాగేంద్రమ్మలతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు, నాయకులు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## బీమా చెక్ అందజేసిన యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్



ముద్దనూరు, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముద్దనూరు బ్రాంచ్ మేనే జర్ ఇతర సిబ్బంది కలిసి పాలసీ లబ్దిదారులు ఆలమూరు పక్కిరయ్య గత సంవత్సరం కొత్తపల్లి వద్ద జరి గిన బైక్ ప్రమాదంలో మరణించగా ఆయన పిఎమ్‌జెజె బివై, పిఎమ్ ఎస్‌బివై భీమా చేసుకోవడం వలన ఆయన భార్య ఆలమూరు భానుకి పై భీమా కింద వచ్చిన మొత్తం 4లక్షల రూపాయలు అందజేశారు. ఈ సంద ర్భంగా మేనే జర్ రాజశేఖర్ కొప్పెర మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఖాతా దారులు ప్రతి ఒక్కరు పిఎమ్‌జెజెబీవై, సీఎంఎస్‌బి వంటి ప్రభుత్వ భీమాలను చేసుకొని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మల్లేశ్వర రెడ్డి, క్యాషియర్ అనురాధ, క్లర్క్ మహేష్, అటెండెర్‌లు లక్ష్మి నరసయ్య కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

– సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కడప నగరానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు సలావుద్దీన్ జువెలర్స్ అధినేత సయ్యద్ సలావుద్దీన్ అన్నారు. శుక్రవారం కర్నూలు ప్రధాన కేంద్రంగా వెలువడుతూ రకాయలసీమ, కోస్తాంధ్ర జిల్లాలకు వ్యాపించిన సూర్య వెలుగు జాతీయ దినపత్రిక క్యాలెండరును ఆయన ఆవిష్కరించారు. పాత్రికేయులకు సంబంధించి ఇళ్లు, ఇళ్ల స్థలాలతో పాటు వారిని ప్రభఉత్వం గురించే విధంగా అందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న, పెద్ద పత్రికలు, చానెళ్లు అనే తేడా లేకుండా గతంలో ప్రభుత్వాల హయాంలో ఎలా ఇచ్చేవారో అలాగే ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడమే పల్లెకు పోదాం ప్రధాన లక్ష్యం

బిజెపి నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరించడమే పల్లెకు పోదాం కార్యక్రమం ప్రధాన లక్ష్యమని బిజెపి నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు తెలిపారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నుంచి మొదలయ్యే పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా రాజుపాళెం మండలంలోని టంగుటూరు, తొండలదిన్నె, రాజుపాళెం గ్రామాలలో ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఇంటింటికి వెల్లి బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాల గురించి వివరించారు. దేశంలోని ప్రతి ఒక్క పౌరుడు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హుడని, ఇలాంటి దళారి వ్యవస్థ లేకుండా ఆన్‌లైన్‌లోనే నేరుగా ధరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఆరోగ్యం కోసం విశ్వకర్మ పథకాల కింద శిక్షనా మరియు రుణసౌకర్యం, ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కలెక్షన్లు, ఉచిత రేషన్, కేజి బియ్యం 29 రూపాయలకే భారత్ బియ్యం, గొర్రెలు, మేకలు, కోళ్లు, పందుల పశుపోషణ కోసం అందిస్తున్న రుణ సహాయం గురించి ఇంటింటికి వెల్లి వివరించారు. బిజెపి చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల గ్రామీణ ప్రజలు హర్శం వ్యక్తం చేశారన్నారు. తమకు తెలియని ఎన్నో పధకాల గురించి నాయకులు ఇంటి వద్దకు వచ్చి వివరించారని ఆనందం వ్యక్తం చేశారు. తమ శక్తి సామర్ధ్యాలను బట్టి తమకున్న నైపుణ్యాన్ని బట్టి కేంద్ర ప్రభుత్వ పథకాలకు ధరఖాస్తు చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుపాళెం మండల అధ్యక్షులు గోపు నరసింహులు, రూరల్ మండల అధ్యక్షులు సంజీవ, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్ర రావు, స్థానిక బీజేపి నాయకులు, మహిళామోర్చా మైనార్టీమోర్చా నాయకులు పాల్గొన్నారు.

## విజయవాడకు వెళ్తున్న ఆశా కార్యకర్తలను అరెస్టు చేయడం దుర్మార్గం

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు రాజీవ్ సర్కిల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా గురువారం విజయవాడకు వెళ్తున్న ఆశా వర్కర్లను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, సీఐటీయూ పట్టణ కార్యదర్శి విజయ్‌కుమార్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం అరెస్టుకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఆశాలు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన కార్యక్రమాన్ని భగ్నం చేసి అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బాల సుబ్బయ్య, ఆశా వర్కర్ యూనియన్ అధ్యక్షులు ఎస్తేరు రాణి, కౌసల్య, రమణమ్మ, లక్ష్మీ, మల్లేశ్వరి, తులసి, రామాంజనమ్మ, ఆశా వర్కర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త



స్థానిక మోడంపల్లెలో నివాసం ఉంటున్న టి.ఇంది రమ్మ (45) అనే మహిళా అనా రోగ్యంతో మరణించగా అంత్యక్రియలు చేయ డానికి ఎవరు లేకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌం డేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, ,మునింద్ర, నాయబ్‌రసూల్, గంగాధర్‌రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాల యంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన దాతలు 82972 53484, 91822 44150అనే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా వారు కోరారు.

## అనాథ వృద్దులకు పండ్లు , స్వీట్లు పంపిణీ

బద్వేలు, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ పీఆర్‌టీయూ 52వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని డెమొక్రమటిక్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు రవిశంకర్ ఆధ్వర్యంలో ఆనంద నిలయం అనాధాశ్రమంలో పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్సీలు బి.మోహన్‌రెడ్డి, పి.సుధాకర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో పీఆర్‌ట యూను స్థాపించడం జరిగిందన్నారు. వీరు ఉపాధ్యాయ లోకానికి ఎన్నో ఉపయోగకర జీవోలను ఇప్పించి మేలు చేయడం జరిగిందని, ప్రభుత్వానికి మరియు ఉపాధ్యాయులకు మధ్య పీఆర్‌టీయూ వారధిగా ఉంటూ వారికి ఆర్థిక, సర్వీసు ప్రయోజనాలు ఎన్నో అందించడం జరిగిం దని తెలిపారు. అమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పీఆర్‌టీయూను ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర విభజన తర్వాత డాక్టర్ డి.శ్రీను డెమొక్రటిక్ పీఆర్‌టీయూను స్థాపించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి మధ్య డెమొక్రటిక్ పీఆర్‌టీయూ వారధిగా ఉంటూ ఉపాధ్యాయుల సేవాదల్ పేరుతో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఎన్నో సేవాకార్యక్రమాలను అందిస్తుందన్నారు. ఉపాధ్యాయుల ప్రయోజనాలు కాపాడడంలో డెమొక్రటిక్ పీఆర్‌టీయూ నిజాయతీ, నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్‌తో పాటు పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ నగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని ఎంపీకి వినతి

బద్వేలు, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)



బద్వేలు పట్టణంలోని భగత్ సింగ్ నగర్‌లో నివాసాలు ఏర్పరుచుకుని నివసిస్తున్న పేదల ఇళ్లకు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ శుక్రవారం లింగాల మండలంలో ఉన్న ఎంపీ అవినాష్‌రెడ్డికి సంబంధిత కాలనీవాసులు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత సింగ్‌నగర్ వాసులకు జగనన్నన్న కాలనీలో చేర్చి పట్టాలు వైఎస్సార్ హౌసింగ్ గృహాలను మంజూరు చేయాలని కోరారు. స్పందించిన ఎంపీ ఈ విష యమై జాయింట్ కలెక్టర్‌కు వివరించినట్లు వారు తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆర్డీవోతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తమకు హామీ ఇచ్చి నట్లు వారు వివరించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, ఓబయ్య, చంద్రశేఖర్, జకరయ్య, రామ రాజు, సుబ్రమణ్యం, బాబు, చంద్రపాల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పేద విద్యార్థులను ప్రోత్సహించడమే ఎఫ్‌సిఎన్ లక్ష్యం

పోరుమామిళ్ల , ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)



గ్రామీణ ప్రాంతాలలో విద్యనభ్యసిసస్తున్న విద్యార్థులను ప్రోత్సహించేలా తమ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోందని ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్‌నీడ్ సంస్థ వ్యవస్థాపకులు చిత తోమాస రెడ్డి, డాక్టర్ గీత పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని కాలువపల్లె, గానుగపెంట పాఠశాలలో విద్యనభ్య సిస్తున్న విద్యార్థులకు ఆ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. సుమారు 409 మంది విద్యా ర్థులకు వీటిని అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటు మన ప్రాథమిక హక్కు...

పీలేరు, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుయువత టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మై వైఫస్ట్ ఓటు ఫార్ సీబీఎన్ కార్యక్రమాన్ని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపు మేరకు యువ ఓటర్లకు చైతన్యం కల్పించడానికి మై వైఫస్ట్ ఓటు ఫార్ సీబీఎన్ కార్యక్రమానికి సంబంధించి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అబ్బూరి చంద్రబాబు, బాబునాయుడు తెలుగు యువత నియోజకవర్గఅధ్యక్షులు మహేంద్రరెడ్డి టీఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు ముబారక్, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ఎన్టీఆర్ నఫీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటును నమోదుచేసుకోవాలన్నారు. రాష్ట్రాన్ని అభివద్ధి చేసే మంచి నాయకుడిని ఎన్నుకోండి , ఉద్యోగ ఉపాధి అవకాశాలు నూతన పరిశ్రమలు తీసుకువచ్చే నాయకుడిని ఎన్నుకుందాం. విజన్ ఉన్న నాయకులను గెలిపించుకుందాం. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టే రాజకీయ నాయకులకు గద్దె దింపాలని రాష్ట్ర సమగ్ర అభివద్ధికి కషిచేసే నాయకుడిని సీఎంగా చేసుకుందామన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారు, రాజధాని అమరావతిగా నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దేశ చిత్రపటంలో మన రాష్ట్రం అగ్రగామిగా ఉండాలని తపించారు. మన రాష్ట్ర అభివద్ధి మన చేతుల్లోనే ఉంది దొంగలను దోపిడీదారులను ఎన్నుకుంటే రాష్ట్రం రావణకాష్టమే యువత ఆలోచించాలని యువత వేసే ఓటుపైనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి యువకుడు ఓటు నమోదుచేసుకోవాలని నమోదు చేసుకునేలా మేము సహకరిస్తామని ఓటే మన ఆయుధమని మంచి ఎమ్మెల్యేలు ఎన్నుకుంటే మన ప్రాంతం మంచిగా అభివద్ధి చెందుతుందని మనకోసం మన భవిష్యత్తుకోసం ఆలోచించే నాయకున్ని ఎన్నుకోవాలని నాయకుడి చరిత్రను నిశితంగా గమనించాలన్నారు. రాష్ట్రంలో 8 నుంచి 10 శాతం కొత్త ఓటర్లు ఉన్నారని వారి ఓటు ద్వారానే ప్రభుత్వం ఏర్పాటు అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుయువత టీఎన్ఎస్ఎఫ్ నాయకులు దనుంజయనాయుడు, మిట్టమీద శివ, క్రాంతిరెడ్డి, ముని, బాబ్జీ, శ్రీనివాసులు, హనీఫ్, హేమంత్, అబ్దుల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తుమ్ముడిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి దేశం నేతల వినతి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

కడప ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా సోదరుడు అహ్మద్ బాషాపై చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మాధవి, భూపేష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలు శుక్రవారం జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు స్టేషన్‌పై దాడి చేసి ఎమ్మెల్యే తమ్ముడు టీడీపీ నేత ఆరీఫుల్లాను కొట్టడం, నా ఇంటికి వచ్చి నాపై దాడి చేస్తానని, టీడీపీ అధినేతపై అనుచిత వ్యాఖ్యలు చేశారని తక్షణమే ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జంగంపల్లి, కొత్తపల్లెలో బాబూ ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ



– విస్తృత ప్రచారంలో పుత్తా

కమలాపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త: మండల పరిధిలోని జంగంపల్లె, కొత్తపల్లె గ్రామాల్లో, అలాగే కమలాపురం పట్టణంలోని పైడిమాను కాలనీల్లో శుక్రవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి విస్తృతంగా పర్యటించి బాబూ ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో తెదేపాకు ఓట్లు వేసి చంద్రబాబునాయుడును సీఎం చేయాలని రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బోయిళ్ల రామమునిరెడ్డి, శంకర్‌రెడ్డి, నాగిరెడ్డి, దర్మారెడ్డిలు, లింగంపల్లి సుబ్బరాయుడు, కిశోర్‌రెడ్డి, టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బాండెడ్ లేబర్ నిర్మూలన దినోత్సవం

కడప లీగల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

నగరంలోని మద్రాసు రోడ్డులో ఉన్న మున్సిపల్ హైస్కూలు మెయిన్‌లో శుక్రవారం సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.బాబాఫకృద్దీన్ బాండెడ్ లేబర్ నిర్మూలన దదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాండెడ్ లేబర్ నిర్మూలన దినం ప్రాముఖ్యతను తెలిపారు. బాండెడ్ లేబర్ యాక్ట్ 1976లో భారతదేశంలో బాండెడ్ లేబర్ సిస్టంను రద్దు చేయడానికి ది బాండెడ్ లేబర్ సిస్టం యాక్ట్ 1976 అనే చట్టం రూపొందించడం జరిగిందని వెట్టిచాకిరి నిర్మూలన, నిర్బంధ ఉచిత విద్య, చైల్డ్‌లైన్ టోల్‌ఫ్రీ నంబరు 1098, 15100, చైల్డ్ రైట్స్, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి చదివిన సంస్థకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రాథమిక హక్కులు మరియు విధులు తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఆఫీసర్ చెన్నారెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ సాంబశివరావు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీనివాసులు, మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నారాయణ, ఇన్‌ఛార్జి డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సునీత, మున్సిపల్ హైస్కూలు మెయిన్ హెచ్‌ఎం నాగమణి, ప్రెసిడెంట్ క్యాండిల్ ఆర్గనైజేషన్, ఎన్జీవో అజయ్‌కుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రైన్‌కు లింకు కలుపుతూ బస్సు సౌకర్యం

మైదుకూరు పిబ్రవరి 9, ప్రభాత వార్త

మైదుకూరు డిపో నుండి రోజు ఉదయం 4గంటల 45 నిమిషములకు కడప రైల్వేస్టేషన్‌కు (బోంబాయి –చెన్నై) రైలుకు లింకు కలుపుతూ బస్సు సౌకర్యం కల్పించడమైనదని డిపో మేనేజరు కె.శ్రీనివాసులు తెలిపారు.అలాగె 6 గంటలకు కడప నుండి బయలుదేరి మైదుకూరు, పోరుమామిళ్ల, సీతారాంపురం మీదుగా పామూరుకు తిరిగి పామూరు నుండి నేరుగా కడప రైల్వే స్టేషన్‌కు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ సౌకర్యాన్ని ప్రయాణికులు వినియోగించుకోవలసినదిగా కోరారు.

## మద్యం స్వాధీనం - కేసులు నమోదు

దువ్వూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండలంలోని ఎదమడక తనిఖీ కేంద్రం వద్ద శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా 9 లీటర్ల మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో తెలంగాణ మద్యం సీసాలు మొత్తం 11 సీసాలు (9 లీటర్లు), అలాగే చింతకుంటలో ఎలాంటి అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి నుంచి 15 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

## మండల అభివద్ధికి సహకరించాలని మంత్రికి వినతి

జిల్లా అభివద్ధి సలహామండలి సభ్యులు డాక్టర్ హబీబ్‌బాషా

పీలేరు, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త

పీలేరు మండల అభివద్ధికి సహకరించాలని రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కోరారు. శుక్రవారం రొంపిచెర్లలో జిల్లా అభివద్ధి సలహామండలి సభ్యులు డాక్టర్ హబీబ్‌బాషా పీలేరు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు.మంత్రి ఈవిషయంపై మంత్రి సానుకూలంగా స్పందించి అభివద్ధికి సహకరిస్తారన్నారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ రొంపిచెర్లలో డాక్టర్ హబీబ్‌బాషాను పలకరించిన మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రతి ఇంటి గడప వద్దకు ప్రభుత్వం ద్వారా అందిన సహాయ సహకారాలు తీసుకెళ్లాలి అంటూ సూచించారు. పలు అంశాలపై మంత్రి తో హబీబ్‌బాషా చర్చించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఇబ్రహీమ్, జోహార్, వార్డుమెంబర్లు ఆబీద్, ఏఎంసీ డైరెక్టర్లు మునీర్, వైసీపీ నాయకులు జిలానీ, అల్లాబక్షు,జెట్టి మణి, రమణ తదితరులు ఉన్నారు.


## బి.కొత్తకోటలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

బి.కొత్తకోట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

బి.కొత్తకోట మండలంలో శుక్రవారం జాతీయ నులిపురుగుల దినోత్సవంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ విస్తృతంగా చేపట్టారు. ఉదయం ఎంపీడీవో, ఎంఈవోలు ప్రభుత్వాసుపత్రి మెడికల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలో మాత్రలు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలు మింగడం వలన శరీరంలోని నులిపురుగులు పూర్తిగా నశించి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా మండలంలోని డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు, జిల్లా పరిషత్ పాఠశాలలు, బాలికల హైస్కూలు, మోడల్ స్కూళ్లు, ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, విద్యాశాఖాధికారులు, ప్రిన్సిపల్లు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై భారం మోపిన వైసీపీని గద్దెదించాలి

– టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

ప్రజలపై పెనుభారం మోసి ప్రజలకు భారంగా మారిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందేనని టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని పలు డివిజన్లలో బాబూ ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి ప్రజలను తెదేపాకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వలసపల్లె గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తాం

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్



మదనపల్లె, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

పట్టణానికి దగ్గరలో ఉన్న వలసపల్లె గ్రామ పంచాయితీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శుక్రవారం గ్రామ సర్పంచ్ సరస్వతమ్మ తనయుడు నాగరాజరెడ్డి ఆధ్వర్యంలో నిస్సార్‌అహ్మద్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డిలతో కలసి కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కక్షసాధిం పుతో గ్రామాన్ని అబివృద్ధిలో విస్మరించారన్నారు. వైకాపాలో ఉన్న గ్రామ కార్యకర్తలపై కేసులుకూడా పెట్టడం జరిగిందన్నారు. ఇక అలాంటివి ఏమీ ఉండవని నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా వలసపల్లెను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మంత్రిపెద్దిరెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను ఆదరించి మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాన్నారు. వైకాపా మళ్ళీ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు అన్నీ యదావిధిగా కొనసాగుతా యన్నా రు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైకాపా ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీట వేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు జన్నే రాజేంద్రనాయుడు, కౌన్సి లర్లు మెబీనా, సలీం, ప్రసాద్‌బాబు, సర్పంచ్‌లు శరత్‌రెడ్డి, ఈశ్వరయ్య, నాయ కులు మస్తాన్‌రెడ్డి, కోటూరి ఈశ్వర్, గణేష్, సురేంద్ర పాల్గొన్నారు.

## ముస్లింలను మోసగిస్తున్న వైకాపా నాయకులు

### రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఎ.మస్తాన్



మదనపల్లె, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

గుంటూరులో జరిగే ఇస్తిమాకు వెళ్ళనున్న ముస్లిం సోదరులకు ఉచితంగా రైలు సౌకర్యం కల్పించినట్లు మదనపల్లె వైకాపా నాయకులు ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. శుక్రవారం ఆయన మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముస్లింలు నిర్వహించే ధార్మిక కార్యక్రమాలను వైకాపా నాయకులు రాజకీయం చేస్తున్నారన్నారు. ఇస్తిమా కార్యక్రమానికి ప్రభుత్వ సహకారం తీసుకుటుందేకాని ఏ రాజకీయ పార్టీ నాయకుల సహకారం తీసుకోదన్నారు. రాజకీయాలకు అతీతంగా ముస్లింలు ఎంతో పవిత్రంగా నిర్వహించే ఇస్తిమాను కూడా వైకాపా నాయకులు రాజకీయానికి వాడుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. యాత్ర-2 సినిమాకు జీఓను విడుదల చేసి చిత్రాన్ని చూసేందుకు ప్రజలపై ఒత్తిడి తేవడం పట్ల వైకాపా నాయకులకు పైత్యానికి నిదర్శనమన్నారు. సొంత చార్జీలతో ముస్లింలు రైలులో గుంటూరు ఇస్తిమాకు వెళ్ళడం జరుగుతోందన్నారు. వైకాపా నాయకులు ఇకనైనా ప్రకటనలు చేసే ముందు అన్ని తెలుసుకొని చేయాలన్నారు.

## యూనివర్శిటి పేరుతో మోసగిస్తున్న వైకాపా

### జనసేన, టిడిపి, సిపిఐ నాయకులు ఎద్దేవా



మదనపల్లె, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

రాష్ట్రంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందిన బిటి కళాశాలను యూనివర్శిటిగా చేస్తామంటూ వైకాపా ప్రభుత్వం ప్రజలను, విద్యార్థులను మోసగిస్తొందని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి, టిడిపి ఆర్‌జె.వెంకటేష్, సిపిఐ మురళి తెలిపారు. శుక్రవారం వీరు అనుచరులతో కలసి బిటి కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌ను కలసి ప్రశ్నించారు. ఈ సంద ర్భంగా రాందాస్‌చౌదరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పరిపాలన, మాట నడవడిక కుట్రపూరితమేనన్నారు. ఎంపి మిథున్‌రెడ్డి బిటి కళాశాలను ప్రభుత్వం పరం చేశామని ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. యూనివర్శిటి కూడా చేశామని చెప్పడం మరింత మోసం అన్నారు. రెండు రోజుల క్రితం బిటి కళాశాలలో ఎంపి,ముఖ్యమంత్రులకు పాలాభిషేకం చేయడం ఎంతవరకు సమం జసం అన్నారు. కేవలం ఎన్నికల కోసమే వైకాపా నాయకులు ఆడుతున్న నాటకం అన్నారు. బిటి కళాశాలకు సంబంధించి చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెలుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగాల శివరామ్, గ్రానైట్ బాబు, సునావుల్లా, రెడ్డమ్మ, సరోజ, నాగవేణి, జంగాల గౌతం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మోడీ విధానాలపై 16న దేశవ్యాప్త బంద్



మదనపల్లె, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతు వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న దేశవ్యాప్త గ్రామీణ బంద్ చేపట్టనున్నట్లు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణప్ప తెలిపారు. శుక్రవారం ఎస్టీయూ కార్యాలయంలో కార్మికసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్ మతోన్మాద విధానాలు రైతుల పాలిట ఉరితాళ్ళుగా మారి ఐదేళ్ళలో లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే సమ్మెను జయప్రదం చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు దేవ, తిరుమల, సురేష్‌కుమార్, మస్తాన్, సలీంబాషా, మాధవ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండి జనరల్ మెడిసిన్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన పద్మతేజ

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

ఎండి జనరల్ మెడిసిన్‌లో మదనపల్లెకు చెందిన పద్మతేజ గోల్డ్‌మెడల్ సాధించింది. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటి విజయవాడ నిర్వహించిన స్నాతకోత్సవంలో పద్మతేజకు గోల్డ్‌మెడల్‌ను అందజేశారు. పట్టణంలోని ఎస్‌బిఐ కాలనీకి చెందిన సుబ్రమణ్యం, నిర్మల దంపతుల కుమార్తె పద్మతేజ 2020లో ఎండి జనరల్ మెడిసిన్‌ను పూర్తి చేశారు.ఈ కోర్సులో ఆమెకు 75మార్కులు రావడంతో యూనివర్శిటిచే గవర్నమెంటు అందజేశారు. గోల్డ్‌మెడల్‌ను వైస్‌ఛాన్సరల్‌కే బాబ్జి, నిమ్‌హ్యాండ్స్ డైరెక్టర్ ప్రతిమమూర్తి చేతుల మీదుగా అందుకొన్నారు. పద్మతేజను పట్టణ ప్రజలు అభినందించారు.

## పేద వృద్ధులకు బెడుషీట్లు పంపిణీ



మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

అనాధులను ఆదుకోవడం మహాకార్య పౌండేషన్ ముందుంటుందని పౌండర్ పూర్ణిమ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రోడ్డుపక్క ఉన్న అనాద వృద్ధ మహిళను చేరదీసి దుప్పటి, ఆహారాన్ని అందించారు. అలాగే ఆర్టీసి బస్టాండు ఆవరణంలో చలికి వణుకుతూ వృద్ధ మహిళలకు బెడ్‌షీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమతం శ్రీనివాసులు, బహుజన సమాజ్‌పార్టీ మండల అధ్యక్షులు హర్షయ, ప్రసాద్, బిఎస్‌పి పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు ఓటు వేస్తే అభివృద్ధికి వేసినట్లే

### – మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి



పులివెందుల టౌన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

ప్రజలు వచ్చే ఎన్నికల్లో జగనన్నకుఓట్లు వేస్తే అభివృద్ధికి వేసినట్లేనని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంలో వ్రుక్రవారం వైఎస్ మనోహర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఈ ప్రభుత్వం ద్వారా కలిగిన లబ్ధిని గురించి కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, కమీషనరు రమణారెడ్డి, జేసీఎస్‌లు పార్నపల్లె కిషోర్, చంద్రమౌలి, కోఆప్షన్ సబ్యుడు చంద్రమౌలి, కౌన్సిలర్లు, నాయకులు రమేష్ నాయుడు, విజయ్‌కుమార్‌నాయుడు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో పల్లెకుపోదాం



పులివెందుల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ కడపజిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం దేశవ్యాప్తంగా పల్లెకుపోదాం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సింహాద్రిపురం మండలంలోని గురిజాల గ్రామంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి, తదితరులు పర్యటించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. రాత్రి అక్కడే బసచేసి ప్రధానికి మద్దతు ఇవ్వవలసినదిగా కోరారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 10వేల మందికిపైగా కార్యకర్తలు పల్లెకుపోదాం కార్యక్రమంలో పాల్గొన్నారు. అయోధ్యలో రామాలయ నిర్మాణానికి కృషిచేసిన నరేంద్రమోడీకి మద్దతుగా ప్రజాప్రతినిధులు, తదితరులతో తీర్మానాల మీద సంతకం తీసుకున్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం



వేంపల్లె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేదలకు మెరుగైన వైద్యం అందుతోందని వేంపల్లె ఎంపీడీవో దివిజసంపతి, ఎంపీపీ ఎస్.లక్ష్మిగాయత్రిలు అన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష2 విడత సందర్భంగా శుక్రవారం వేంపల్లె 5వ సచివాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి స్పెషలిస్టు వైద్యులు వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికోసం ప్రత్యేక వైద్య శిబిరం ద్వారా ఆధునిక వైద్య సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు స్వాతిసాయి, స్పెషలిస్టు వైద్యులు రమణయ్య, శ్రీనివాస్, ఈవోఆర్డీ మల్లికార్జున రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ విధానాలు దేశ ప్రజానీకానికి ప్రమాదం



వేంపల్లె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంధు, పారిశ్రామిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ ఆవరణలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఏఐటీయూసీ జిల్లా డిప్యూటి జనరల్ సెక్రెటరీ కె.సి.బాదుల్లా, భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షులు బల్లారపు రామాంజనేయులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలు రైతులపాలిట ఉరితాళ్లుగా మారి ఐదేళల్లో 3లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. మోడీ తీసుకువచ్చిన 4లేబర్‌కోడ్స్ మూలంగా పరిశ్రమల్లో సంపద సృష్టించే కార్మికులను ఏ హక్కులు లేని బానిసలుగా మార్చాయని, కేంద్ర, రాష్ట్ర సంస్థల్లో 23లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నా దేశంలో యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగ భారత్ వెలిగిపోతోందని వారు విమర్శించారు. మోడీ తీసుకువచ్చిన జీఎస్టీ వల్ల ప్రతిరోజు ధరలు పెరుగుతున్నాయన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేని కారణంగా పౌష్టికాహారం లోపించి ఆకలిచావులు పెరిగాయన్నారు. ఎన్నడూ లేనంతగా భారతదేశంలో పేదరికం పెరిగిందన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మం డల వర్కింగ్ ప్రెసిడెంట్ దస్తగిరి, కోశాధికారి నాగేశ్వరరావు, ఐఐటీ సెక్యూరిటీ యూనియన్ ప్రధాన కార్యదర్శి బాబ్‌జాన్, సివిల్ సప్లైస్ హమాలి యూనియన్ మండల కార్యదర్శి రామాంజనేయులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణపై అవగాహన



వేంపల్లె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

నులిపురుగుల నివారణపై తాల్లపల్లె పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ షఫి వున్నీసా అవగాహన కల్పించారు. శుక్రవారం తాళ్లపల్లె, వేంపల్లెలోని జడ్పీ బాలుర, ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివిజాసంపతి పరిశీలించి నులిపురుగుల నివారణ గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు స్వాతిసాయి, హెచ్‌ఎం దస్తగిరి, కరస్పాండెంట్ రమణారెడ్డి, పీఈటీ రాజశేఖర్, ఉపాధ్యాయులు, ఏఎన్‌ఎం జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు గత 30 సంవత్సరాలుగా చేస్తున్న సుధీర్గ పోరాటం చివరి దశకు చేరుకుంది. ఏడుగురు జడ్జీల ధర్మాసనం సుప్రీం కోర్టులో రెండు రోజులుగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా సుప్రీం కోర్టులో సహాయ సహకారాలు అందిస్తుంటే జగన్ ప్రభుత్వం మాత్రం కల్లబొల్లి మాటలు చెప్పి ఎస్సీలకు సంబంధించిన 27 పథకాలను రద్దు చేసి మాదిగ ఉపకులా వారి నడ్డి విరిచిందని బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీని బంగాళాఖాతంలో కలపడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బబీజేపీ నాయకులు నాగరాజు, రాజవేఖర్, బాలస్వామి, ఓబన్న, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## 450 మందికి వైద్య పరీక్షలు



దువ్వూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండల పరిధిలోని గుడిపాడు గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్యశిబిరాన్ని వైద్యాధికారులు డా.వికసిత, నాగయ్య, శ్రీలలితలు నిర్వహించారు. ఈ శిబిరంలో 450 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. అలాగే కంటి వైద్య సహాయకుడు 53 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 46 మందికి అద్దాలు అవసరమని గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు ఇళ్ల వద్దకే వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. అలాగే నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా దువ్వూరు కస్తూర్బా బాలికల హైస్కూల్లో డా.సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. వీటిని ఉపయోగించడం వల్ల నులిపురుగులు చనిపోయి రక్తహీనత లేకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణశ్రీ, వైద్యసిబ్బంది రాజగోపాల్, విజయకుమారి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి విరాళం



దువ్వూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండల కేంద్రమైన దువ్వూరులోని శ్రీకాళీకామాత దేవాలయం అభివృద్ధికి జనసేన నాయకుడు పి.లక్ష్మీనరసయ్య రూ.2.70లక్షలు విరాళం అందజేశారు. ఈ విరాళంతో దేవాలయంలో గ్రానైట్ సపట వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతనమైన గుడి అభివృద్ధికి తన వంతు సహాయం అందజేశామన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు డా.తిరుమలరావు, జనసేన నాయకులు రామచంద్రుడు, కొండయ్య, రామ్మోహన్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## వైవీయూ బోటనీ ప్రొఫెసర్ ఆచార్య మధుకు రూ.43.27 లక్షల ప్రాజెక్టు



వైవీయూ ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

యోగి వేమన విశ్వవిద్యాలయం బోటని ప్రొఫెసర్ , ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఎ. మధుసూదన్ రెడ్డికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బయోడైవర్సిటీ బోర్డ్ రూ.43.27 లక్షల ప్రాజెక్టును మంజూరు చేసింది. ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ మెంబర్ సెక్రెటరీ ఐఎఫ్ఎస్ ఆఫీసర్ రమేష్ కుమార్ సుమన్ నుంచి ఉత్తర్వులు విశ్వవిద్యాలయానికి అందాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతుల ప్రయోజనం కోసం గ్లోరియోసా సూపర్బా ఎల్. సాగు అలానే వాణిజ్యీకరణపై పైలట్ ప్రాజెక్ట్" గా దీన్ని పేర్కొన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ కు ప్రాజెక్టు రావడం పట్ల ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రధాన ఆచార్యులు ఎస్.రఘునాథ్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి, ఆచార్య చంద్ర ఓబుల రెడ్డి అభినందించారు. వివిధ జాతీయ సంస్థల నుంచి ఇదివరకే నాలుగు ప్రాజెక్టులను పొందిన ఆచార్య మధు కు స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు మంజూరు చేసిన ప్రాజెక్ట్ ఐదోవది కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోటని ప్రొఫెసర్ , ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఎ. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్లోరియోసా సూపర్బా మొక్క ఆఫ్రికా, ఆగ్నేయాసియాలోని పలు ప్రాంతాలలో వ్యాధులను నయం చేయడానికి ఆయుర్వేద ఔషధ మూలికగా , కొల్చిసిన్ కంటెంట్ కోసం ఔషధ పరిశ్రమలచే విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఆర్థరైటిస్, గౌట్, రుమాటిజం, వాపు, అల్సర్, రక్తస్రావం పైల్స్, చర్మ వ్యాధులు, కుష్టు వ్యాధి, నపుంసకత్వము, పాముకాట్లు మొదలైన వాటిని నయం చేయడానికి ఈ మొక్కను ఉపయోగిస్తారు. మొక్క భాగాల నుండి ప్రధానంగా దుంపలు, గింజలు, కొల్చిసిన్, కొల్చికోసైడ్ (దాని) నుండి వివిధ సమ్మేళనాలు వేరుచేస్తున్నారు. మొక్కను విరివిగా వినియోగించడం వల్ల అంతరించిపోతున్న జాతుల్లో మిగిలిపోతోంది. ఈ కారణంగా మొక్క రైతులు వినియోగించేందుకు అనువైనదిగా సాగు పద్ధతులను అభివృద్ధి చేసేందుకు యూనివర్సిటీ కేంద్రంగా పరిశోధన జరుగుతుందన్నారు. మొక్కలను పెంచడం దగ్గర నుంచి వాటిని సంరక్షణ పద్ధతులు, ఎక్కువ విత్త నాల ఉత్పత్తి, అధిక దిగుబడి తదితర అంశా లపై శాస్త్రీయ పరిశోధన చేస్తామ న్నారు. వాణిజ్యీకరణపై రైతులకు అవగాహన కల్పించి పంట సాగుకు అనువైన వాతావరణాన్ని వివరించి చైతన్యం చేస్తామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని రైతుల ప్రయోజనం కోసం గ్లోరియోసా సూపర్బా ఎల్. సాగు వాణిజ్యీకరణపై పైలట్ ప్రాజెక్ట్ ను మంజూరు చేయడం పట్ల బయోడైవర్సిటీ బోర్డు కు కృతజ్ఞతలు తెలిపారు.

## వాసు, మాధవిపై అపనిందలు మోపితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారు

### – షేక్ జిలానీ బాషా



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

ఉన్నత కుటుంబానికి చెందిన వాసు, మాధవిరెడ్డిలపై అపనిందలు మోపితే ప్రజలు మిమ్మల్ని నమ్మరని తెదేపా నాయకుడు షేక్ జిలాని బాషా తెలిపారు. శుక్ర వారం ఆయన తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా తమ్ముడు అహ్మద్ బాషా పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆకాశంపై ఉమ్మితే ఏమవుతుందో తెలుసుకోవాలన్నారు. అభం శుభం తెలియని వాసు, మాధవిరెడ్డి దంపతులపై చేసిన, చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపు



కడప ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

కడప నగర శివారులోని కె.ఎస్. ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ విభాగం వారి ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక క్యాంపును కొప్పర్తి గ్రామంలో ఈ రోజు అనగా 09. 02.2024 వ తేది శుక్రవారం లాంచనంగా ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్.మూర్తి గారు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కె సుజాత అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. జగదీశ్వర్ రెడ్డి గారు ముఖ్య అతిథిలుగా హాజరై మొదటి రోజు స్వచ్ఛ భారత్ లో భాగంగా కొప్పర్తి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో,రోడ్లకు ఇరు వైపుల ఉన్న కంప చెట్లను, చెత్తను తొలగిస్తూ, పరిసరాలను పరిశుభ్రం చేస్తూ, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా వారిని చైతన్య వంతం చేశారు. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్ మూర్తి సర్పంచ్. కె.సుజాత గారు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. జగదీశ్వర్ రెడ్డి కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి.ప్రేమ్ కుమార్ ఎన్ ఎస్ ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ జె.సురేష్ బాబు ఎన్.ఎస్.ఎస్ సిబ్బందితో పాటు వాలంటీర్లు పాల్గొన్నాను.

## ఆకాశమే హద్దుగా డంపింగ్ చేస్తున్న త్రివేణి కంపెనీ

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబుల వారిపల్లె మండలం మంగం పేట ఏపీఎండీసీ గనుల విస్తరణ కోసం రైతుల నుంచి తీసుకున్న భూములకు సంబంధించి భూములు పరిహారం విషయంలో శీత ప్రేమ చూపుతున్నట్లు త్రివేణి అధికారులపై విమర్శలు గుప్పిస్తున్నారు. అన్ని భూ రికార్డులు ఉండి గతంలో కొంత మంది రెవెన్యూ అధికారులు చేసిన తప్పుల తడకలు దృష్టిలో ఉంచుకొని అనర్హులకు అందలం, అర్హులకు మొండి చెయ్యి అందిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. భూములకు సంబంధించిన భూ రికార్డులు ఉన్నప్పటికీ సర్వే నంబరు 8లో కొందరు లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని కంపెనీ ద్వారా పరిహారం పంపిణీ సాగిస్తూ ఉండేది. అయితే గతంలో అన్ని భూ రికార్డులు ఉన్న కొందరికి మాత్రం అడంగల్‌లో లేవని సాక్షిపుతూ పరిహారం పంపిణీలో జాప్యం చేస్తూ నిర్లక్ష్య సమాధానాలు ఇస్తూ భూ సర్వే పరిహారం పంపిణీ చేసి అధికారులు సాకులు చెబుతూ మేమేమీ చేయలేమంటూ చేతులెత్తేస్తూ ఉన్న వవారికి లేనట్లు లేని వారికి మాత్రం బడా బాబులకు అలాగే రాజకీయ పరపతి ఉన్న వారికి మాత్రం పరిహారం ఇస్తూ నిరుపేదలైన వారికి భూ హక్కుదారులకు పరిహారం పంపిణీలో పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొంత మంది రైతులకు సంబంధించిన చెట్లకు, భూములకు కూడా పరిహారం పంపిణీలో జాప్యం జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు చొరవ చూపి అరఢ్హులకు పరిహారం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## రాష్ట్రంలో విద్యా విప్లవం

వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య



పులివెందుల, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్యావిప్లవం సృష్టించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం తథ్యమని వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్యఎన్నికల జోష్యం చెప్పారు. రాష్ట్రమంతటా విద్యా వెలుగుల వ్యాప్తితోనే సీఎం జగన్ పేదరికానికి స్వస్తి పలకనున్నట్లు ఆయన వెల్లడించారు. వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం కడప జిల్లా అధ్యక్షుడు సాయిదత్త, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామలక్ష్మణ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆధ్వర్యంలో శుక్రవారం పులివెందులలో జగనన్న కాలేజ్ కెప్టెన్స్ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. పలు కళాశాలలకు చెందిన విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న కాలేజ్ కెప్టెన్స్ విద్యార్థులతో మమేకమై జగనన్న హయాంలో జరిగిన ములపై వారిలో అవగాహన పెంచారు. జగనన్న హయాంలో మారిన విద్యారంగం స్థితిగతులను సమగ్రంగా వివరించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జరిగిన విద్యారంగం, నాడు-నేడు కార్యక్రమాన్ని విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పానుగంటి చైతన్య మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని తెలిపారు. అమ్మఒడి, నాడు-నేడు, పాఠశాల స్థాయి నుండే ఇంగ్లీష్ మీడియంలో విద్య, విద్యార్థులకు బైజూస్ యాప్‌తో కూడిన ట్యాబ్‌లను ఉచితంగా అందించడం, తదితర వాటి ద్వారా సరికొత్త విద్యావిప్లవం సృష్టించారని ఆయన ప్రకటించారు. కేజీ నుండి పీజీ వరకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందరికీ అందిస్తూ విదా ర్థుల ఉన్నత భవితకు బంగారు బాటలు వేశారని కొనియాడారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొక్కవోని దీక్షతో మహాయజ్ఞం చేస్తున్నట్లు చైతన్య వెల్లడించారు. అందుకు కేవలం పథకాలు మాత్రమే సరిపోవన్న వాస్తవం ఆయనకు బాగా తెలుసునని వ్యాఖ్యానించారు. పేద కుటుంబాలలో విద్యా వెలుగులు విరజిమ్మినప్పుడే సంపూర్ణంగా పేదరికం సమిసిపోతుందన్న విశ్వాసంతోనే ఆయన వేలకోట్లను విద్యార్థులపై పెట్టుడిగా పెడుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో తమ బాగు కోసం కన్నతల్లిదండ్రుల కన్న మిన్నగా చూసుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు నేటితరం విద్యార్థులు తమ జీవితాంతం రుణపడి ఉన్నట్లు చైతన్య తెలిపారు. ఆ రుణాన్ని కొంతైనా తీర్చుకునేందుకే ఎన్నికల రణంలో జగన్‌కు అండగా నిలవాలని విద్యార్థిలోకం యావత్తు సమిష్టిగా స్వచ్ఛందంగా నిర్ణయించుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో విపక్షాలు ఎన్ని జిత్తులమారి ఎత్తులు వేసినా విద్యార్థుల శక్తి ముందు చిత్తేనని పానుగంటి చైతన్య తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ కమిటి చైర్మన్ చిన్నప్ప, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, నాల్గో వార్డు కౌన్సిలరు కిషోర్, జిల్లా విద్యార్థి విభాగం నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, రాఘవేంద్రారెడ్డి, శరత్‌రెడ్డి, పవన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మస్తాన్, ఉపేంద్ర, జగదీష్, శ్రీకాంత్‌రెడ్డి, సాయి, శివ, జయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగులను తరిమేద్దాం ఆరోగ్యంగా జీవిద్దాం



చాపాడు, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

నులి పురుగుల వల్ల పలు రుగ్మతలకు కారణమౌతున్నాయని వాటిని ఒక్క మాత్రతో తరిమేసి ఆరోగ్యంగా జీవించాలని జిల్లా ప్రోగ్రామ్ డాక్టర్ నాగ శాస భూషన్, డాక్టర్ సునీత పేర్కొన్నారు. చాపాడు వైద్యా ధికారులు డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ కావ్య మాధురి, డాక్టర్ ఓబులేసుల ఆధ్వర్యంలో శుక్రవారం చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల అన్ని అంగన్వాడి, ప్రైమరి పాఠశాలలో ఉన్నత పాఠశాలలో, కళాశాలలలో 1వ సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు ఉండే బాలబాలికలకు నులి పురుగుల మాత్రలను (400 యంజి అల్బెండజోల్) మధ్యాహ్నం భోజనం చేసిన ఒక గంటకు విధ్యార్థుల చేత నమిలి మింగించాలని వారు ఉపాధ్యాయులకు, అంగన్వాడి కార్యకర్తలకు సూచించారు. జాతీయ నులి పురుగుల నిర్మూళన దినోత్సవం సంధర్భంగా స్ధానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధ్యార్ధులకు అల్బెండజోల్ మాత్రలను నమిలి మింగించారు. నులి పురుగుల వలన అనారోగ్యానికి గురి కావడంతో పాటు రక్తహీనత వస్తుందని, నులి పురుగులను తరిమి వేయాలని వారు తెలిపారు. 1-2 సంవత్సరాల పిల్లలకు అర్ధ మాత్ర మాత్రమే వేయాలని, రెండు సంవత్సరాల నుండి 19సంవత్సరాల వరకు పూర్తి మాత్ర వేయాలని, మాత్రలను సప్పరించాలని తెలిపారు. చేతులు శుభ్రం చేసుకునే విధానం గురించి ఖాదర్‌పల్లెలో సీహెచ్ఓ మహాదేవ్ యాదవ్, నరహరిపురం ఉన్నత పాఠశాలలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘువయ్య, లక్ష్మిపేట ఉన్నత పాఠశాలలో ఆశానోడల్ పర్సన్ సుకన్య, విధ్యార్ధులకు తెలియజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆశా, అంగన్వాడి, కార్యకర్తలు, విధ్యార్ధులు పాల్గొన్నారు.

## బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 2వ వార్డులో శుక్రవారం నిర్వహించిన బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ప్రజా సంక్షేమ పధకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండలం కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బండి విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్‌కార్యదర్శి తాటి శ్రీనివాసులుయాదవ్, పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్ట బాలచరణ్‌కుమార్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, రాజు పాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాధరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్, 41వ వార్డు శూలం శివప్రసాద్, నాగసుబ్బరాయుడు, ముదిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, పర్లపాడు చంద్ర, టీఎన్‌టీయూసి పట్టణ అధ్యక్షులు తమ్మిశెట్టి శ్రీనివాసులు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, పెన్నా నగర్ మజీద్, పట్నం మాబాష, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 9వ డివిజన్‌లో బాబూ స్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ



కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

కడప అసెంబ్లీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డిలు శుక్రవారం 9వ డివిజన్‌లో బాబూ స్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిపెస్టోను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, వికాస్ హరి, శివకొండారెడ్డి, అస్సాం నరసింహారెడ్డి, గౌతం, రవి శంకర్‌రెడ్డి, సునీత, సుబ్బరాయుడు, విశ్వ ప్రగతి చిట్స్ ఎండీ తుంగా రమణయ్య, చల్లా మధుసూదన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతో ఆరోగ్య సమాచాన్ని నిర్మిద్దాం

డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మల్లేష్



బద్వేల్ ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

బద్వేల్ మండలము బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని కోటవీధి,సురేంద్ర నగర్, బద్వేల్ మండలం పరిధిలోని తొట్టిగారిపల్లి పరిది లోని, బద్వేల్ మున్సిపాలిటీ మరియు బద్వేల్ మండలం గవర్నమెంట్ ప్రైవేట్ పాఠశాలలు మరియు జూనియర్ కాలేజీ నందు సంవత్సరం నుంచి 19 సంవత్సరము, ఉన్న బాలురు బాలికలకు నులిపురుగుల నివారణ కోసము 18 వేల ఆల్బెండజోల్ మాత్రలు వైద్యాధికారిణి డాక్టర్ పి జోష్న స్వర్ణలత మరియు డాక్టర్ వినయ్ కుమార్ డాక్టర్ సౌమ్య,డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మింగించడమైనది. ఈ కార్యక్రమంలో బద్వేల్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మల్లేష్ ఉన్నత పాఠశాల మరియు బాలికలు ఉన్నత పాఠశాల అనంతరాజపురం జాతీయ నులిపురుగుల దినోత్సవం పరీక్షించడమైనది దినోత్సవం ప్రైవేట్ పాఠశాల గవర్నమెంట్ పాఠశాలలో అంగన్వాడి సెంటర్లు జూనియర్ కాలేజ్ నందు ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వరకు వారికి ఆల్బెండజోలుమ మింగించి రక్తహీనత రాకుండా చూడవలసిన బాధ్య త మెడికల్ ఆఫీసర్స్ మరి ఏఎన్ఎం పైన ఎంతైనా ఉన్నది, ఆరోగ్యవంతమైన సమాజము నిర్మిద్దాం పేర్కొనడమైనది, కార్యక్రమంలో హెల్త్ ఎడ్యు కేటర్ బి వెంగయ్య మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి,చేతుల శుభ్రత గురించి పిల్లలకు అవగాహన కల్పించడ మైనది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వి. మల్లేష్ డాక్టర్ పి.జోష్న స్వర్ణలత డాక్టర్ జె వినయ్ కుమార్,డాక్టర్ బి. శ్రీనివాసులు,డాక్టర్,సౌమ్య హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు వెంకటరామిరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు. ఏఎన్.ఎమ్ లు ఆశా కార్యకర్తలు పాల్గొనడంఅయినది.

## విద్యతోనే ఉన్నత స్థానం జీవిత గమ్యం

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి



పీలేరు, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త

స్థానిక తిరుపతి మార్గంలో వీఎస్ఎన్ విద్యాసంస్థల అధినేత్రి మాధవి అధ్యక్షతన పాఠశాల సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత స్థానం సాధించవచ్చు జీవితంలో గమ్యస్థానానికి సులభతరమవుతుందని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం తిరుపతి మార్గంలోని వీఎస్ఎన్ విద్యాసంస్థల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరు చదువుకోవాలన్న ఉద్దేశ్యంతో ఎన్నడూలేని విధంగా విద్యకు ఎక్కువ నిధులు కేటాయించి పాఠశాలలలో నాడు-నేడు పథకం ద్వారా టేబుళ్ళు, పెయింటింగ్‌లు వేయించారన్నారు. కార్యక్రమంలో పోలీసు సీఐ ఎన్.మోహన్ రెడ్డి, ఎంఈఓ లోకేశ్వరరెడ్డి, అపస్మారాష్ట్ర అధ్యక్షులు రఘునాధరెడ్డి, కడప అపస్మా అధ్యక్షులు రమణారెడ్డి, వీఎస్ఎన్ కరెస్పాండెంట్ మాధవి, వీఎస్ఎన్ పాఠశాల ఉపాధ్యాయ బందం, విద్యార్ధులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కెఓఆర్ఎంలో టాప్ అకాడమీ వారి ప్లేస్‌మెంట్ డ్రైవ్



కడప ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

కడప నగరం లోని స్థానిక కే ఓ ర్ ఎం కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ లో టాప్ అకాడమీ, బెంగళూరు వారు ప్లేసెమెంట్ డ్రైవ్ నిర్వయించారు. ఇందులో భాగంగా టాప్ అకాడమీ రిసోర్స్ పర్సన్స్ హర్షిత్ మరియు రవి ఈ ప్లేసెమెంట్ డ్రైవ్ లో పార్టిసిపేట్ చేసిన 150 విద్యార్థిని విద్యార్థులకు రిటన్ ఎక్సమ్ , గ్రూప్ డిస్కషన్, హ్ ర్ రౌండ్ మరియు టెక్నికల్ రౌండ్ నిర్వయించి ఉత్తమ ప్రదర్శన కంబరిచిన 11 మంది విద్యార్థిని విద్యార్థులను సెలెక్ట్ చేసుకొన్నారు. సెలెక్ట్ అయిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ వేమా కీర్తన, రేవంత్ రెడ్డి, వసుమతి, మస్తాన్ బీ, లిఖిత, మొహమ్మద్ థోఫిక్, వెంకట మేఘన, మౌనికబీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కి చెందిన సాయి కార్తికేయ, రమ్య శ్రీ మరియు యోగేశ్వర్ రెడ్డి లకు మొదటిగా 6 నెలలపాటు 70,000 రూపాయల విలువైన ఉచిత ట్రైనింగ్ ను లేటెస్ట్ టెక్నాలజీస్ ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, పైథాన్ మరియు ఇతర టెక్నాలజీస్‌లో నిశ్నాథులను చేసి ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీస్ లో సెలెక్ట్ కావడానికి సపోర్ట్ చేయడం జరుగుతుందని తెలియ చేసారు. కళాశాల కరెస్పాండంట్ శ్రీమతి లిఖిత రెడ్డి మాట్లాదుతూ విద్యార్థిని విద్యార్థుల కొరకు 100% ట్రైనింగ్ మరియు ప్లేసెమెంట్స్ సపోర్ట్ చేయడానికి కే ఓ ర్ ఎం కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ ముందువరసలో ఉందని తెలియ జేసారు. ఇందులో కాలేజీ ప్రిన్సిపాల్ జి లావణ్య, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ రెడ్డి మురళి, విభాగ అధిపతులు ఉపాద్యాయులు సెలెక్ట్ అయినా విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

## రేషన్ బియ్యం పట్టివేత

డ్రైవర్ అరెస్ట్

రామాపురం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రామాపురానికి చెందిన పటాన్ బాబ్‌జాన్ ఇంటి వద్ద ఆటోలో 12 బస్తాలు (480) కేజీలు రేషన్ బియ్యాన్ని సంచుల్లో శుక్రవారం రాత్రి ఆటోలో రాయచోటికి వెళ్లేందుకు సిద్ధంగా ఉండా ముందస్తు సమా చారంతో తహసీల్దారు అరవింద్ కిశోర్, ఎస్సై ప్రసాద్‌రెడ్డి, సిబ్బంది వెళ్లి బియ్యాన్ని, ఆటోను స్వాధీనం చేసుకొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఆటో డ్రైవర్ బాబ్‌జాన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి.ఎల్.ప్రసాద్‌రెడ్డి తెలిపారు. బియ్యాన్ని తహసీల్దారుకు అప్పగించిన ఆయన రాచపల్లి డీలరుకు స్వాధీనం పరిచినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దివ్యాంగులకు రాజ్యాధికారమే లక్ష్యం

– రాష్ట్ర భారత్ దివ్యాంగ పార్టీ ఉపాధ్యక్షులు వెంకటరామరాజు

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత 77 సంవత్సరాలుగా దివ్యాంగుల పట్ల వివక్ష చూపుతూ వచ్చాయని అందుకు కారణం దివ్యాంగులేనని ప్రతి గల్లీకి ఒక సంఘం ఏర్పాటు చేసి వివిధ సంఘం నాయకుల మధ్య ఐక్యత లేకపోవడం వల్ల జరిగిన అనర్థమేనని రాష్ట్ర భారత్ దివ్యాంగ పార్టీ ఉపాధ్యక్షులు ముప్పాల వెంకట రామరాజు తెలిపారు. ప్రస్తుతం వివిధ సంఘాలను కలిపి రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసే దిశగా ఈనెల 11న ఉదయం 10 గంటలకు స్థానిక డైట్ కాలేజీలో అన్నమయ్య జిల్లా కార్యవర్గ ఎన్నిక నిర్వహిస్తామని రాష్ట్ర నాయకులు ప్రత్యేక ఆహ్వానితులుగా వస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలో దివ్యాంగులచే పోటీ నిర్వహిస్తూ మాకున్న ఓటు బ్యాంకును రాజకీయ నాయకులను ఆలోచించేటట్లు చేస్తామని ఇందులో ఎలాంటి సందేహం లేదని తెలిపారు. దివ్యాంగుల హక్కుల హక్కులు, సంక్షేమం సాధించి ప్రతి దివ్యాంగునికి సంక్షేమ ఫలాలు అందే దిశగా ప్రయత్నిస్తామని తెలిపారు. దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని వివిధ రాజకీయ పార్టీల స్టేజీపైన చెప్పడే మాకీ ఆచరణలో శూన్యమని విమర్శించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ సంఘ నాయకులు, దివ్యాంగులందరూ ఈ సమావేశంలో పాల్గొని జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని దివ్యాంగ సమస్యల పట్ల చిత్తశుద్ధిగా పరిష్కరించే వారిని ఎన్నుకోవాలని తెలిపారు.

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం



రాయచోటి, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దామని తెలియజేస్తూ శుక్రవారం మధ్యాహ్నం భోజనానంతరం మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు అన్ని పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాల నందు విద్యార్థినీ విద్యార్థులకు అల్బెండోజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది మింగించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ నులిపురుగుల నుండి రక్షణ పొందేందుకు చేతి గోళ్లను చిన్నవిగా, శుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎప్పుడూ శుభ్రమైన నీటిని తాగాలని, ఆహారాన్ని బాగా కప్పి ఉంచాలని సూచించారు. ఏదైనా తిన్న తర్వాత, మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని ఆయన తెలిపారు. 2024 ఫిబ్రవరి 9వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా తప్పనిసరిగా గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన అంశాలు ఆయన తెలిపారు. 1నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు, కిషోర బాలలకు అల్బెండోజోల్ 400 మి. గ్రా మాత్రలు అంగన్వాడీ, పాఠశాలలల్లో ఉచితంగా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. డీ వార్మింగ్ చేయబడిన పిల్లలు, కిశోర బాలలకు ఫిబ్రవరి 16న జరిగే మాప్ ఆఫ్ రోజు ఈ మాత్రలను తప్పని సరిగా వేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ మాత్రలు పిల్లలకు అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో అందుబాటులో ఉంచడం జరిగిందని ఆయన తెలిపారు. నులిపురుగుల సంక్రమణ ఎక్కువగా ఉన్న పిల్లలు, కిశోర బాలలకు మాత్రలు వేసుకొన్న తర్వాత వికారం, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, నీరసం లాంటివి కలిగే అవకాశం ఉందని, ఇవి కొద్దిసేపే ఉండి తగ్గిపోతాయని, కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు. అత్యవసర వైద్య సహాయానికి 104కు, మరింత సమాచారానికి ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడి కార్యకర్తలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి. జమాల్బి, ఆశా క్యాకర్త, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామిత్వా పథకం కింద ఆస్తి రికార్డుల పంపిణీ

చిన్నమండెం, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :



శుక్రవారం చిన్నమండెం మండలంలోని వండాడి గ్రామ పంచాయతీ నందు స్వామిత్వా పథకం కింద ఆస్తి రికార్డుల పంపిణీని సర్పంచ్ ముసల్‌రెడ్డితో కలిసి ఈఓపిఆర్‌డి అండ్ ఆర్డి పవన్‌కుమార్ ప్రారంభించారు. శుక్రవారం తమ ఇంటి ఆస్తి రికార్డులు పొందిన స్వామిత్వా పథకం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పుడు లబ్ధిదారులకు తమ ఇళ్లను సొంతం చేసుకునే హక్కు, చట్టపరవమైన పత్రం ఉంటుందని చెప్పారు. లబ్ధిదారులకు వారి ఇళ్లకు సంబంధించిన చట్టబద్ధమైన పత్రాలను అందజేసినట్లు ఆయన తెలిపారు. వచ్చే మూడు నాలుగు రోజుల్లో గ్రామంలోని ప్రతి ఇంటికీ ఇటువంటి ఆస్తి కార్డులు ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. మన గ్రామంలో అనేక వివాదాలను అంతం చేయడానికి యాజమాన్య హక్కు గొప్ప మాధ్యమంగా సహాయ పడుతుందని వారు పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో భూమి, ఇంటి యాజమాన్యం ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. ఆస్తి రికార్డు ఉన్నప్పుడు పౌరులు విశ్వాసం పొందడంతో పాటు పెట్టుబడికి కొత్త మార్గాలు తెరుచుకొనే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఆస్తి కార్డు పొందిన తర్వాత వారు తమ ఇళ్లపై బ్యాంకుల నుండి రుణాలు సులభంగా పొందవచ్చని అన్నారు. 6 సంవత్సరాలలో గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడానికి తీసుకున్న కార్యక్రమాలను ఆయన వివరించారు. మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ల వంటి క్రమబద్ధమైన పద్ధతిలో స్వామిత్వా పథకం మన గ్రామ పంచాయతీలకు, గ్రామ నిర్వహణను సులభతరం చేస్తుంది. గ్రామాల్లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను పర్కిరించడానికి వీలు కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుమిత్రమ్మ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మోడీ పాలన ప్రపంచ దేశాలకు ఆదర్శం



చిన్నమండెం, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :

ప్రధాని నరేంద్రమోడీ పాలనలో దేశం అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు పెడుతోందని, భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ అన్నారు. కేంద్ర పార్టీ పిలుపు మేరకు శుక్రవారం చిన్నమండెం మండలం పడమటికోన కస్బా గ్రామంలో సాయిలోకేష్ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు గడపగడపకు తిరిగి తొమ్మిదన్నర సంవత్సరాలలో నరేంద్రమోడీ పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి గ్రామ స్థాయిలో ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో పల్లెకు పోదాం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం తమ స్టిక్కర్లు అంటించుకొని ప్రచార్భాటాలకు పోతోందని విమర్శించారు. భారతదేశం నేడు విశ్వగురువుగా విరాజిల్లుతోందంటే అది కేవలం నరేంద్రమోడీ చరిష్మాతో పాటు ఆయన అకుంఠిత దీక్ష, కఠోర శ్రమయే కారణమని తెలిపారు. దేశం మరింత అభివృద్ధి చెందాలన్నా, అట్టడుగు స్థాయి ప్రజల నుంచి అత్యధికుల వరకు సమన్యాయం జరగాలన్నా బిజెపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని, ఇందు కోసం యావత్ దేశ ప్రజలు మోడీకి మద్దతు తెలిపి రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## విద్యార్థుల ఎదుగుదలకు నులిపురుగుల నివారణే లక్ష్యం

డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్

పీలేరు, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త



పిల్లల మానసిక ఎదుగుదలకు అవరోధం కలిగించే నులిపురుగల నిర్మూలన, ఆల్బెండోజల్ మందుల తోనే సాధ్యమని విద్యార్థులు గమనించాలని అన్నమయ్య జిల్లా యన్‌డీడీ కార్యక్రమ ప్రత్యేక పరిశీలకులు డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. శుక్రవారం తలపుల పీహెచ్‌సీ పరిధిలో నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగల నిర్మూలన కార్యక్రమాన్ని డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా డాక్టర్ అహ్మద్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి శారీరక మానసిక పోషకాహార లోపాల్ని నిర్మూలనకు ప్రతి విద్యార్థి ఆల్బెండోజల్ 400 ఎంజీ మందులను విధిగా వేసుకోవాలని తెలిపారు. డాక్టర్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత అంశాలు గురించి వివరిం చారు. పిల్లలు భోజనం తిన్న తరువాత ఆల్బెండోజల్ 400 ఎంజీ మందులు ప్రతి ఒక్కరికి ఇచ్చారు. 01-05 సంవత్సరాల లోపు పిల్లలు 12201 మందికి గాను 11666 మందికి మందులు వేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు రమేష్‌రెడ్డి, చంద్రశేఖర్, శివయ్య, హెచ్ఎం, హెచ్‌ఈలు కొండయ్య, శ్రీనివా సులు, కుసుమ, భార్గవి, నాగవేణి , కుముద పాల్గొన్నారు.

## 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

పీలేరు, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త

స్థానిక ఆర్టీఓ ఆఫీసు నందు మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక లయన్సు క్లబ్ సభ్యులు కంటి పరీక్షలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగాహాజరైన సీఐ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వం విధించిన నియమనిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ వారి జీవితాలను సుఖశాంతులతో ఉండేటట్లుగా ప్రవర్తించి సుఖమయ జీవితాన్ని గడపాలన్నారు. పోలీసువారైనా, రవాణాశాఖ వారైనా వాహన చోదకుల మేలుకోరి నియమ నిబంధనలు పాటించాలని సూచిస్తారు. యువత ముఖ్యంగా ఈఆదేశాలను పాటించాలని కోరారు. లయన్సుక్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ పరిసర ప్రాంతాల్లో అనేక రకాల సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా కంటిపరీక్షల కార్యక్రమాన్ని జరుపుతున్నామన్నారు. అన్నమయ్య జిల్లా రోడ్డు భద్రత కమిటీ సభ్యులైన షీ ఎన్జీవో పీలేరు అధ్యక్షురాలు పీవీఎస్ లక్ష్మీ మాట్లాడుతూ వాహన చోదకులు జాగ్రత్తగా మనసును ఆందోళన వైపు మళ్లించకుండా జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని అందుకు అవసరమైన నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మన భద్రతకోసం రూపొందించిన రహదారి భద్రత సూత్రాలను అనుసరించాలన్నారు. ఆర్టీసీ డిపో మేనేజరు బండ్లకుమార్ మాట్లాడుతూ వాహన చోదకులు తగిన మెలుకువలతో జాగ్రత్తలు పాటిస్తూ ఎక్కువ మందిని ఆటోలలో ఎక్కించుకోకుండా తగిన మోతాదులలో భద్రత నియమాలు పాటిస్తూ ప్రయాణాలు సాగించాలని కోరారు. ఈకార్యక్రమంలో లయన్సుక్లబ్ అధ్యక్షులు సురేంద్రరెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు తమ కుటుంబ సభ్యులు, వారితో ప్రయాణిస్తున్న ప్రయాణికుల జాగ్రత్తలు దషిలో ఉంచుకుని వాహనాలు నడపాలన్నారు. ఈకార్యక్రమంలో ఆనంద్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, కంటి పరీక్షలు నిర్వహించారు.

## వైసీపీ ప్రభుత్వంలో ప్రతి స్కీమ్ స్కాములే

7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్‌రెడ్డిదే

తెదేపా జాతీయనేత నల్లారి

పీలేరు, ఫిబ్రవరి 09 ప్రభాతవార్తః



ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బడ్జెట్ అంతా రంకెలతో అంకెల గారడి తప్ప ఏమీలేదని బడ్జెట్ అంచనాలు కొండంత ఖర్చులు గోరంత అన్న చందంగా ఉందని తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. స్థానిక తెదేపా కార్యాలయంలో తెదేపా శ్రేణులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 13వేల కోట్లు రెవెన్యూలోటును 44వేలు కోట్లకు చేస్తూ 35వేల కోట్ల ద్రవ్యలోటును 60వేలు కోట్లకు పెంచిన ఘనత ఆర్థిక మంత్రి బుగ్గనదేనన్నారు. ఆర్థిక శాఖ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పన్నుల బాదుడు తప్ప కొత్త అంశాలేమి లేవని రాష్ట్ర ప్రజలకు మభ్యపెట్టడానికి తప్ప మరొకటి కాదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో తీసుకొచ్చిన ప్రతి స్కీమ్ స్కామ్‌లుగా మార్చి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి రాష్ట్ర ప్రజలపై పన్నుల భారం మోపుతూ రిజిస్ట్రేషన్ చార్జీలు భారీగా పెంచి 7సార్లు విద్యుత్ చార్జీలు పెంచి విద్యుత్ చార్జీల వడ్డనలో ఎక్కడా రాజీపడని వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేసిందన్నారు. విద్యార్థులకు అందజేసిన ట్యాబుల్లో నాడు-నేడు పేరుతో స్కూళ్లకు రంగులు వేయడంలో వేలకోట్లు అవినీతికి పాల్పడుతూ జగనన్న విద్యాదీవెనలో 7లక్షల మందివిద్యార్థులకు కోత విదిస్తూ మోసం చేశారన్నారు. నాసిరకం మద్యంతో వేలమందిని పొట్టన పెట్టుకున్న జగన్ సర్కార్ ఆదాయం సష్టించడం చేతకాక నేడు మద్యం మీద వచ్చే డబ్బుతో నడుస్తుందన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రద్దుచేస్తూ ఆరోగ్యశ్రీ కు నిధులు అంతంత మాత్రంగా కేటాయిస్తూ 34 లక్షల పొదుపు గ్రూపులకు మొండిచేయి చూపించారన్నారు. రైతు భరోసా ద్వారా లబ్దిదారులసంఖ్య తగ్గిస్తూ సున్నా వడ్డీ పంట రునాలకు 5లక్షలు నుంచి 3లక్షలకు కుదిస్తూ ఆక్వా రంగానికి పాతాళానికి తొక్కారన్నారు. బీసీ సంక్షేమ సబ్‌ప్లాన్ నిధులు 75 వేల కోట్లు దారి మళ్లిస్తూ 30 పథకాలను రద్దుచేసినా బీసీలు అంటూ నాటక మాడుతున్న కపటనాటక సూత్రదారి జగన్‌రెడ్డి అన్నారు. 2010లో తెదేపా తీసుకున్న దాని కం టే నాలుగురెట్లు రెట్టింపు చేసి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అప్పులు 11.58లక్షలు కోట్లు అప్పుచేసి అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత సీఎం జగన్‌రెడ్డిదేనన్నారు.